క్లుప్తంగా

మొహర్రం శాంతియుతంగా జరుపుకోవాలి



నారాయణపేట రూరల్: మొహర్రం పండుగను కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ రవిబాబు కోరారు. గురువారం స్థానిక పీఎస్‌లో నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు చర్యలు చేపట్టాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తును ఏర్పాటుచేశామని, పీర్ల చావిడీల వద్ద వాలంటీర్లను నియమించాలన్నారు. అవసరమైన చోట్ల రోడ్ డైవర్షన్, ట్రాఫిక్ మళ్లింపునకు వాహనదారులు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన రాజేందర్



మరికల్: సీఐగా రాజేందర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. సైబరాబాద్ నుంచి మరికల్ సీఐగా పదోన్నతిపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇటీవలకాలంలో సమాజంలో జరుగుతున్న సైబర్‌నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే మహిళలపై అసభ్యకరంగా వ్యవహరించిన వారిపై కఠినచర్యలు ఉంటాయన్నారు. అనంతరం పేటలో ఎస్పీ వెంకటేశ్వర్లను కలిశారు.

దుప్పట్లు పంపిణీ

మక్తల్: లయన్స్‌క్లబ్ ఆఫ్ బీమా అధ్యక్షుడు అంబాదాస్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని పస్పులవద్ద గోరక్షకులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గోవులకు పండ్లుఅందజేశారు. కార్యక్రమంలో సభ్యులు శరణప్ప, అంబ్రేష్, గోశాల నిర్వాహకుడు రఘుప్రసన్నబట్, పారిజాత, అక్షిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

భోపాల్‌లో శిక్షణకు ఒకేషనల్ ఇన్‌స్పెక్టర్

దామరగిద్ద: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రత్యేక శిక్షణకు ఎంపికైన స్థానిక జెడ్పీఉన్నతపాఠశాల ఒకేషనల్ ఇన్‌స్పెక్టర్ శంభులింగం గురువారం భోపాల్ తరలివెళ్లారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పండిత్‌సుందర్‌లాల్ శర్మసెంటర్ ఫర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ భూపాల్ సమగ్రశిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ప్రత్యేక శిక్షణకు పంపించినట్లు పాఠశాల ఎచ్‌ఎం జ్యోతి తెలిపారు. జూలై 31 నుంచి ఆగస్ట్4వరకు నిర్వహించనున్న శిక్షణకు బయలు దేరినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

నిండిన పెద్ద చెరువు

ధన్వాడ: ఎడతెరిపి లేని వర్షానికి మండలంలోని అన్నిగ్రామాల్లో చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. ధన్వాడ పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండుకుంది. అలాగే మండల కేంద్రం నుంచి ఎమ్మోనోనిపల్లి, గున్ముక్ల, మంత్రోనిపల్లి గ్రామాలకు వెళ్లేరోడ్డులో ఉన్న వాగు పొంగిపోర్లుతుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్‌ఐ రమేష్ దారి వెంటవెళ్లకుండా అడ్డంగా కంపచెట్లు ఏర్పాటుచేశారు. మండలం నుంచి పాతపల్లి వెళ్లేదారిలో ప్రజలు రాకపోకలపై జాగ్రత్త వహించాలని సూచించారు.

కొనసాగుతున్న సమ్మె

నారాయణపేట రూరల్: కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె గురువారంతో 22రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. జీఓ 60 ప్రకారం కార్మికుల వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణత్యాగంతో సాధించుకున్న 29రకాల చట్టాలను తుంగలోతొక్కి కట్టుబానిసలా పనులు చేయిస్తుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో నర్సింహులు, వెంకటయ్య, హన్మంతు, రవి, వెంకటేష్, రాజు, రాయప్ప, కృష్ణయ్య, భగవంతు, గోవిందు, కృష్ణయ్య, చంద్రమౌళి, మహేష్ పాల్గొన్నారు.

జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

నారాయణపేట: జమాతే ఇస్లామిహింద్ జిల్లా అధ్యక్షుడిగా అర్షద్ ఫైసల్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ సదతుల్లహుస్సెని ఉత్తర్వులు జారీచేశారు. ఈ పదవీలో నాలుగేళ్లపాటు కొనసాగనున్నారు. గతంలో ఆయన ఎస్‌ఐఓ జిల్లా అధ్యక్షుడిగా, రీజినల్ అధ్యక్షుడిగా, జడ్‌ఏసీ మెంబర్‌గా పనిచేయడంతో ఆయన సేవలను గుర్తించి జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడిగా నియమించారు.

బస్సుకింద పడి మేకలు మృతి

మక్తల్: మండలంలోని గుడిగండ్లలో గురువారం సాయంత్రం రోడ్డు పక్కన వెళ్తున్నమేకలు మహబూబ్‌నగర్ నుంచి మక్తల్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సుకిందపడి మృతిచెందాయి. పక్కనే ఉన్న మేకల కాపరీ కావలి శివకు బస్సుతాకడంతో కాలికి తీవ్రగాయాలైయ్యాయి. వెంటనే చికిత్సకోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

భక్తిశ్రద్ధలతో ఖాసీం పీర్లసవారి



అలాయ్ ఇచ్చుకుంటున్న ఖాసీంసాబ్ ఫీర్లు



అలాయ్ బలాయ్ ఆడుతున్న యువకులు

నర్వ: మండలంలోని ఆయాగ్రామాల్లో ఖాసీం పీర్లసవారిని గురువారం తెల్లవారుజామున ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పెద్దకడ్మూర్, కల్వాల్ గ్రామాల్లో ఖాసీం పీర్లకు మొక్కుబడులు ఉన్న భక్తులు కందుర్లు చేపట్టారు. పీర్లకు దట్టీలు, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా పీర్లసవారీని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. వర్షానికి సైతం లెక్కచేయకుండా భక్తులు సవారిలో పాల్గొన్నారు.

ధన్వాడ: పీర్లపండుగను పురష్కరించుకొని పట్టణంలో గురువారం కాసీం పీర్ల సవారిని ఘనంగా నిర్వహించారు. కాసీం పీర్లను ఊరేగిస్తూ మండల కేంద్రానికి చేరుకున్నారు. ఉదయం మజీద్‌ల నుంచి ఊరేగింపుగా బయలుదేరి ప్రధాన వీధుల గుండా తిరుగుతూ పట్టణంలోని కాసీం పీర్ల ఆలయ్-బలయ్ ఉత్సవాలను నిర్వహించారు. వివిధ గ్రామల నుంచి పీర్ల పండుగా వేడుకలను చూసేందుకు భక్తులు తరలివచ్చారు. నేడు మారుతినగర్‌లో ఉన్న బీమ్‌పాతీమ వద్ద ఉత్సవాలు జరగనున్నాయి.

మక్తల్: పీర్లపండుగను పురష్కరించుకొని పట్టణంలో గురువారం కాసీం పీర్ల సవారిని ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా అలాయ్, బలాయ్, నృత్యాలు చేసుకోంటూ ఊరేగింపుతో వెళ్లారు. కార్యక్రమంలో జిలానీ, మునీర్, సోను, చాంద్‌పాషు, మహ్మద్, షబానాబేగం, రుఖీయా, వాహీద్ ఆలీ, మోషిన్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ప్రజాభేరిని విజయవంతం చేద్దాం

- పరిగి మాజీ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

నారాయణపేట: పాలమూరు జిల్లాలోని కొల్లాపూర్‌లో జరిగే పాలమూరు ప్రజాభేరి బహిరంగ సభకు పేట జిల్లాలోని అన్నిమండలాల నుంచి భారీగా జనసమీకరణ చేపట్టి సభను దిగ్విజయం చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సన్నాహాక సమావేశంలో వారు మాట్లాడారు. పాలమూరు ప్రజాభేరి బహిరంగసభకు కాంగ్రెస్ అధినేత్రి ప్రియాంక గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళ డిక్లరేషన్ ప్రకటిస్తారన్నారు. ప్రతిఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని సభను విజయవంతం చేయాలని కోరారు. అందుకు అనుగుణంగా ప్రతి మండలం నుంచి మహిళలను పెద్దఎత్తున తరలించాలన్నారు. వర్షాభావంతో సభ వచ్చే



మాట్లాడుతున్న పరిగి మాజీ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

నెల 5వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్, టీపీసీసీ సభ్యుడు వార్ల విజయ్‌కుమార్, మద్దూర్ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షుడు ప్రసన్న కుమారి, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

'దొంగలెవరో ప్రజలే తేలుస్తారు'

నారాయణపేట: మక్తల్‌లో పోటీ చేసినా.. కొడంగల్‌లో పోటీ చేసినా ప్రజలే బుద్ధిచెప్పారు.. ఈసారి నారాయణపేట పోటీ చేస్తే ప్రజలే దొంగలెవరో తేలుస్తారని బీఆర్‌ఎస్ నాయకుడు చంద్రకాంత్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నేత నాగూరావు నామాజీ జిల్లాలోని ఎమ్మెల్యేలను దొంగలు అనడం సరికాదన్నారు. ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డిపై ఆరోపణలు చేసే ముందు తన రాజకీయ అనుభాన్ని వెనక్కి చూసుకోవాలని హితవు పలికారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల భూములపై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇకపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం అని హెచ్చరించారు. సమావేశంలో కౌన్సిలర్ అమీరుద్దీన్, నాయకులు జగదీశ్, విజయ్‌సాగర్, చెన్నారెడ్డి, శివరాంరెడ్డి, సుభాష్, శ్రీపాద్, వినోద్, సురేందర్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ డీఎం



బదిలీపై వెళ్తున్న డీఎంను సన్మానిస్తున్న కార్మికులు

నారాయణపేట రూరల్: నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు హైదరాబాద్‌లోని కాచిగూడ సిటీ డిపోకు బదిలీ అయ్యారు. ఆయన గత ఏడాది జూలైలో నిజామాబాద్-1 డిపోలో విధులు నిర్వహిస్తూ సెలవులో ఉండి ఇక్కడికి వచ్చారు. ఏడాదిపాటు డిపోలో విధులు నిర్వహించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు సంపాదించారు. తాజా బదిలీల్లో ఈయనకు స్థాన చలనం కల్పించి, ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వి.లక్ష్మిసుధను పదోన్నతిపై ఇక్కడికి పంపించారు. ఆమె పక్షంరోజుల పాటు శిక్షణ తీసుకుని గురువారం డిపోలో బాధ్యతలు తీసుకున్నారు. సాయంత్రం గ్యారేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎం ఆంజనేయులుకు వీడ్కోలు పలికి కొత్త డీఎం వి.లక్ష్మిసుధకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను సిబ్బంది కొనియాడారు. కార్యక్రమంలో ఆర్‌టీఓ వీరస్వామి, సూపరింటెండెంట్ నరేందర్, సీఆర్‌సీ ఆంజనేయులు, శ్రీనివాసులు, మధు, సురేష్, అర్కంచిరవికుమార్, ఎంఎంరెడ్డి, సత్యనారాయణ, బద్రి,హన్మంతు, నారాయణ, వీరణ్ణ, రాజేశ్, చాంద్‌పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మాగనూర్: యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏఎస్‌ఐ మన్నన్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో గ్రామస్తులకు సైబర్‌నేరాలు, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, రోడ్డు భద్రతా నిబంధనలు, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ మాట్లాడుతూ.. లాటరీలు, లోన్స్ ఇస్తామని అపరిచిత వ్యక్తులు కాల్‌చేసి మోసాలకు పాల్పడుతున్నారని, గమనించాలన్నారు. వాహనదారులు రోడ్డుపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

కొండారెడ్డిపల్లి చెరువు అభివృద్ధికి మరో రూ.4 కోట్లు

నారాయణపేట: కొండారెడ్డిపల్లి చెరువు అభివృద్ధికి మరోనాలుగు కోట్లను ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కృషితో ప్రభుత్వం మంజూరు చేసిందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గందె చంద్రకాంత్ వెల్లడించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఇదివరకే కొండారెడ్డిపల్లి చెరువుని రూ.4 కోట్లతో అభివృద్ధి చేయడంతో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించామన్నారు. సమావేశంలో కన్నాజగదీశ్, అమీరుద్దీన్, విజయ్‌సాగర్, సురేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

సీజనల్‌వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

మాగనూర్ (కృష్ణ): సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. గురువారం కృష్ణ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయాశాఖల అధికారులకు సీజనల్ వ్యాధులపై అవగహన నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటినిల్వ ఉండకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీఓ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపాఠశాలకు విద్యార్థినుల ఎంపిక

మక్తల్: 12న జిల్లాకేంద్రంలో యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడాపాఠశాలకు మండలానికి చెందిన విద్యార్థినులు సాయిజ్యోతి, రాహూల్, శివాని, చందన ఎంపికై నట్లు పీఈటీ రమేష్ తెలిపారు. ఆగస్టు 6న సికిందరాబాద్ హకీంపేట క్రీడాపాఠశాలలో జరిగే పోటీలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నర్సింహులు, గోపాల్‌రెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.

ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళి

నర్వ: ఏపీజే అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా మండలంలోని ఉన్నత పాఠశాలలోని గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కలాం దేశానికి చేసిన సేవలను నేటియువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎస్‌ఎంసీ చైర్మన్ రఫీ, డా.శంకర్, హన్మంతురెడ్డి, అయ్యప్ప, నర్సింహ, మౌలాలి, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంతోనే మండలం సాధించుకుందాం

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండలో 79వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. గురువారం సాధన సమితి సభ్యులు దీక్షలో కూర్చోని మాట్లాడారు. అన్నిఅర్హతలు ఉన్న తమ గ్రామాన్ని మండలం చేయాలని ప్రతిపాదనలు పంపినా తెలంగాణ ప్రభుత్వం తిరస్కరించిందని విమర్శించారు. ఇటీవల వరుసగా ఎన్నో గ్రామాలను మండలాలుగా చేసిన కేసీఆర్ కోటకొండతోపాటు కాన్‌కుర్తి, గార్లపహాడ్‌లకు సైతం అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో చెన్నప్పయాదవ్, యాదగిరి, రామకృష్ణ, రమేష్‌బాబు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలకు విద్యార్థుల ఎంపిక

నారాయణపేట: 2023-24 విద్యాసంవత్సరానికిగాను జిల్లాకు చెందిన బీసీ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలో ఇంటర్‌లో ఆన్‌లైన్‌లో అడ్మిషన్‌పొందిన వారికి జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారి డి.కృష్ణమచారి చేతులమీదుగా గురువారం ప్రవేశపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడ్మిషన్ పొందిన మూడో విడతలో ఇద్దరు ఈబీసీ, ఒకరు బీసీ విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థులను అభినందిస్తూ మంచిగా చదువుకొని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఎంపికైనా వారిలో మరికల్ మండలం కల్పన, ధన్వాడ మండలం గోటూర్ వంశిక, కోట్ల హరిశ్వర్‌రెడ్డిలకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట రూరల్ : భారీవర్షాల నేపధ్యంలో అత్యవసరమైతే తప్పబయటకు రావొద్దని సీఐ రవిబాబు, ఎస్‌ఐ విజయ్‌కుమార్ కోరారు. పట్టణంలోని పళ్లవాగు, కొండారెడ్డిపల్లి చెరువు తదితర ప్రాంతాలను పరిశీలించి, వరదనీటి స్థాయిని ప్రత్యేక్షంగా చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వానలు ఎక్కువగా ఉన్నందున నీటిపరివాహక ప్రాంతాలకు వెళ్లొద్దని, వాగులు పొంగుతుంటే దాటడానికి ప్రయత్నం చేయారాదన్నారు. చెరువులు, వాగులు దగ్గర చేపలు పట్టడానికి వెళ్లొద్దని సూచించారు.

కోస్గి: ఎడతెరపి లేని వర్షానికి వాగులు పొంగిపొర్లుతున్నాయని, వాగు సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ జనార్దన్ సూచించారు. ఈ మేరకు గురువారం మండలపరిధిలోని లోదిపూర్, కొత్తపల్లి, ముంగిమళ్ల, ముశ్రీఫా వాగులను సందర్శించి ఆయాగ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రజలు అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. సమావేశంలో ఎస్‌ఐ-2 నరేష్‌తోపాటు సిబ్బంది ఉన్నారు.

మద్దూరు: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ శీనయ్య ప్రజలకు సూచించారు. గురువారం కొత్తపల్లి మండలంలోని లింగల్‌చేడ్ దగ్గర పెద్దవాగును, తిమ్మారెడ్డిపల్లి, భూనీడ్ వాగులను పరిశీలించి తగు సూచలను చేశారు. పాత మట్టి ఇళ్లలో ఉండవద్దని సూచించారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు.



కొండారెడ్డిపల్లి చెరువును పరిశీలిస్తున్న సీఐ

నర్వ: ఎడతెరిపి లేని వర్షాలతో మండలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా పెద్దకడ్మూర్, కొత్తపల్లి గజ్జలమ్మ వాగు నిండి పారుతుంది. ఈ సందర్భంగా స్థానిక ఎస్‌ఐ సీహెచ్ కురుమయ్య ఆయా గ్రామాల్లో తిరిగి ప్రజలను అప్రమత్తం చేశారు. చెరువులు, కుంటల వద్దకు విద్యార్థులు, యువకులు వెళ్లొద్దన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.



వంతెనపై నుంచి రాకపోకలను నిలిపివేస్తున్న అధికారులు

మాగనూర్: మండలంలోని చిన్నవాగు పొంగిపోర్లుతుంది. వంతెనలపై నుంచి వరద నీరు పారుతుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో అప్రమత్తమైన మండల అధికారులు వాగుకు ఇరువైపుల కంపలుఏర్పాటుచేసి పూర్తిగా రాకపోకలను బంద్‌చేయించారు. చిన్నవాగు పరిసరాలలో కొంతమేర పంటలు నీట మునిగాయి. ఎస్‌ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి, ఎస్‌ఐ మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మక్తల్: గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని యర్నాన్‌పల్లిలో రూ. 20 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంతో ఏర్పడిన తెలంగాణలో గతతొమ్మిదేళ్లలో ఒక్కొక్కటిగా సాధిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక పంచాయతీలు ఉండాలని నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం అన్నిరంగాల్లో పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, ఎంపీఓ పావని, ఏఈ లక్ష్మినారాయణ, సర్పంచ్ మణెమ్మ, ఎంపీటీసీ సభ్యులు రంగప్ప, మహిపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కుర్మయ్య, నేతాజీరెడ్డి, సీతారామరావు తదితరులు పాల్గొన్నారు.

బారీకేడ్ల ఏర్పాటు

మండలంలోని జక్లేర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బారీకేడ్లను గురువారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామానికి చెందిన వెంకటేష్‌గౌడ్ కుమారుడు అభిలాష్‌గౌడ్ జన్మదినం సందర్భంగా వీటిని ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, ఎంపీటీసీ సభ్యురాలు పారిజాత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

కాలనీల్లో పర్యటించిన కమిషనర్



పురాతన ఇంట్లో ఉంటున్న మహిళతో మాట్లాడుతున్న కమిషనర్ శశిధర్

కోస్గి: వర్షాల నేపథ్యంలో పట్టణంలోని పలు కాలనీల్లో మున్సిపల్ కమిషనర్ శశిధర్ గురువారం పర్యటించారు. పురాతన ఇళ్లలో నివాసం ఉంటున్న వారిని వెంటనే ఇల్లు ఖాళీ చేయాలని, ప్రత్యామ్నాయం చూసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇతర చోట్ల తాత్కాలిక వసతి కల్పిస్తామని సూచించారు. పలుచోట్ల వర్షం తాకిడికి దెబ్బతిన్న పురాతన ఇళ్లను జేసీబీలతో తొలగింపజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితి ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ 08505-293612కు ఫోన్ చేయాలని సూచించారు. తాగునీటి ట్యాంకులను బ్లీచింగ్ వేసి శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

కోస్గి: సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని ఎంపీపీ మదుకర్‌రావు, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు గురువారం ఎంపీపీ మధుకర్‌రావు అధ్యక్షతన మండల సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశానికి ఎమ్మెల్యే రాకపోవడంతో తూతూమంత్రంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ నివేదికలు చదవగా పలువురు సర్పంచ్‌లు తమ గ్రామ సమస్యలను సభదృష్టికి తెచ్చారు. గ్రామాల్లో విద్యుత్‌సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలు గ్రామాల సర్పంచులు సమస్యను సభదృష్టికి తెచ్చారు. అప్రకటిత కోతలు లేకుండా సక్రమంగా విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అధికారులకు సూచించారు. సీడీపీఓ రోజా అంగన్‌వాడీ టీచర్లకు సామూహికంగా మెమోలు జారీ చేస్తూ వేధిస్తున్నారని పలువురు ఫిర్యాదు చేయడంతో ఎంపీపీ



సమావేశంలో సీడీపీఓను వివరణ అడుగుతున్న ఎంపీపీ

సీడీపీఓను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయిలు, ఎంపీడీఓ వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డితోపాటు అన్నిగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ సమ్మాన్‌నిధితో రైతులకు మేలు



లైవ్‌ను వీక్షిస్తున్న బీజేపీ కార్యకర్తలు

ధన్వాడ: పీఎం కిసాన్ సమ్మాన్‌తో రైతులకు మేలు జరుగుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు మాకం సురేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఫర్టిలైజర్స్ షాపులో ప్రధాన మంత్రి కృషి సమృద్ధి కేంద్రాలను నరెంద్రమోదీ జాతికి అంకితంచేసే కార్యక్రమ లైవ్‌ను బీజేపీ కార్యకర్తలు తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎం కిసాన్ సమ్మాన్‌పేరుతో వివిధరకాల అభివృద్ధి పనులకు నేడు కేంద్రప్రభుత్వం శంకుస్థాపనలు చేసిందని ఈ సందర్భంగా రూ.17వేల కోట్లరూపాయలను 14వ విడత కిసాన్ సమ్మాన్‌నిధికింద 8.5 కోట్లమంది రైతులకు అందజేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య, మల్లయ్య, నర్సింహులు, గోవర్ధన్‌గౌడ్, నారాయణ, విష్ణువర్ధన్, ఉదయభాను, ఉమేష్, రవి పాల్గొన్నారు.

మరికల్: ప్రధాని మోదీ పీఎంకిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితంచేసే కార్యక్రమాన్ని గురువారం మండలంలోని జైకిసాన్‌స్టోర్‌లో ప్రొజెక్టర్ ద్వారా బీజేపీ నాయకులతోపాటు రైతులు వీక్షించారు. అనంతరం 14విడత పీఎంకిసాన్ సమ్మాన్ నిధులను రైతులఖాతాలోకి నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు యూరియా కొరతను నివారించేందుకు దేశంలో రూ. 125 లక్షల పీఎంకిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేశారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రధాని మోదీ పీఎంకిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితంచేసే కార్యక్రమాన్ని గురువారం మండలంలోని జైకిసాన్‌స్టోర్‌లో ప్రొజెక్టర్ ద్వారా బీజేపీ నాయకులతోపాటు రైతులు వీక్షించారు. అనంతరం 14విడత పీఎంకిసాన్ సమ్మాన్ నిధులను రైతులఖాతాలోకి నిధులను విడుదల చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, కర్నిస్వామి పాల్గొన్నారు.

ఓపీఎస్ సాధన రథయాత్రను విజయవంతంచేద్దాం



వాల్‌పోస్టర్‌ను విడుదలచేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : ఓపీఎస్ సాధన రథయాత్రను విజయవంతం చేద్దామని వాల్‌పోస్టర్‌ను గురువారం వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఎదుట విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌తో గతంలో ఎన్నోరకాల ధర్నాలు, నిరసనలు తెలిపినా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈ నెల 16న ఓపీఎస్‌సాధన సంకల్ప రథయాత్ర ప్రారంభమైందని, 29న శనివారం సాయంత్రం 3గంటలకు జిల్లా కేంద్రానికి చేరుకుంటుందన్నారు. జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు పూర్తి మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు. శంకర్, శ్రీనివాస్, రాజగోపాల్, ఆయా శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

పంటలపై నివేదిక పంపండి

నారాయణపేట: ఎడతెరపిలేని వర్షానికి నష్టపోతున్న పంటలపై వ్యవసాయశాఖ క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలను ప్రభుత్వానికి పంపించి పరిహారం అందేలా చూడాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర నాయకులు వెంకోభ డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రైతులు విత్తిన పత్తి పంట అధికంగా నష్టం వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలని కమిటీనిర్ణయించినట్లు తెలిపారు. లాలప్ప, వీరప్ప, లక్ష్మణ్‌నాయక్, బాలప్ప, బాల్‌రెడ్డి,మల్లప్ప యాదవ్, రాములు, గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు వెంకోభ

అంగన్‌వాడీల వినూత్న నిరసన



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

మద్దూరు: జిల్లా స్త్రీశిశు సంక్షేమాధికారి వేణుగోపాల్ అంగన్‌వాడీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రాజెక్టుపరిధిలోని ఆయా మండలాల అంగన్‌వాడీ టీచర్లు, తమ ఇళ్లముందు కుటుంబ సభ్యులతో గురువారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, అంగన్‌వాడీల అధ్యక్షురాలు శశికళ మాట్లాడుతూ.. సీడీపీఓ రోజా ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలను వేదిస్తూ, మెమోలు జారీచేయడంపై ఈనెల 10న జిల్లా కేంద్రంలోని స్త్రీశిశు సంక్షేమా కార్యాలయం ఎదుట ధర్నా చేస్తే డీడబ్ల్యూఓ వేణుగోపాల్ సీడీపీఓను బదిలీ చేస్తానని, అకారణంగా ఇచ్చిన మెమోలను వెనక్కి తీసుకుంటామని, తొలగించిన అంగన్‌వాడీలను ఉద్యోగంలోకి తీసుకునేందుకు అదనపు కలెక్టర్, ఆర్‌డీఓతో విచారణ జరిపిస్తామని హామీఇచ్చారన్నారు. మాట నిలబెట్టుకోకపోవడంతో ఈనెల 24నుంచి కేంద్రాలను బంద్‌చేసి సమ్మెకు దిగినట్లు తెలిపారు.